క్లుప్తంగా

విద్యార్థులను బడిలో చేర్పించాలి



ప్రభుత్వ బడిలో చేర్పించాలని ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రొద్దుటూరు కల్చరల్ : బడి బయట ఉన్న విద్యార్థులను బడిలో చేర్పించాలని ఎంపీజే రాయలసీమ ఇన్‌చార్జి ఎండీ అయూబ్‌ఖాన్ తెలిపారు. ఎంపీజే ఆధ్వర్యంలో స్థానిక సైదా గారి వీధిలో విద్యా జాగృతి ఉద్యమం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలని తెలిపారు. విద్య నేర్చుకుంటే తలరాతను మార్చుకోవచ్చునని, విద్య ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గౌస్ లాజం, షఫీ అహ్మద్, ముక్తియార్, నజీర్‌అహ్మద్, అస్లాం, యూసఫ్, ఫర్హాన్, సోహెల్, తదితరులు పాల్గొన్నారు.

కేశ ఖండన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎంపీపీలు

బ్రహ్మంగారిమఠం : మండలంలోని గొడ్లవీడు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బసిరెడ్డి ఉపేంద్రారెడ్డి కుమార్తె, కుమారుడుల కేశఖండన కార్యక్రమం ఆదివారం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, బిమఠం మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సి.నాగేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నేలటూరు సుబ్బారెడ్డి, కొండా వెంకటరామిరెడ్డి, మణ్యం శంకర్‌రెడ్డి, సర్పంచ్ కృష్ణారెడ్డి, సిద్దారెడ్డి, మల్లేపల్లె ఉపసర్పంచ్ సి.కొండారెడ్డి, బి.కోడూరు సింగల్ విండో అధ్యక్షుడు ఓ ప్రభాకర్‌రెడ్డి, లంకారెడ్డి, పాలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నివాళి



రామాంజనేయులు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న విశ్వనాథరెడ్డి

పోరుమామిళ్ల : పోరుమామిళ్ల ఫారెస్టు రేంజి వెంకటాపురం బీటు ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న మేరువ రామాంజనేయులు ఆదివారం బైక్‌పై బద్వేలు వెళుతూ గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుక్ను వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయ కర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఆదివారం సాయంత్రం రామాంజనేయులు మృతదేహానికి నివాళి అర్పించారు. బాధిత కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

సూచిక బోర్డులను సరిచేయండి



కింద పడిపోయిన సూచిక బోర్డు

పులివెందుల రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రభుత్వ పథకాలకు సంబంధించి అధికారులు సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద పథకాలకు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేశారు. అవి కోద్ది రోజులు భాగానే ఉన్నాయి. తర్వాత బోర్డులు పడి పోయినా వాటి గురించి పట్టించుకునే అధికారులు కరువయ్యారు. దీన్ని బట్టి చూస్తే కూటమి ప్రభుత్వంలో అధికారులు ఎంత నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారో అర్థం అవుతుంది. ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం ఆవరణ సమీపంలో బోర్డులు పడి ఉన్నాయి. ఇప్పటి కైనా సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఎస్జీటీలకు మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలి

కడప ఎడ్యుకేషన్: ప్రస్తుతం జరుగుతున్న బదిలీలకు సంబంధించి ఎస్‌జీటీలకు మ్యానువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆపస్ నాయకులు డిమాండ్ చేశారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డిని ఈ విషయమై ఆదివారం కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించినట్లుగా వెబ్ ఆప్షన్ల ద్వారా బదిలీలు నిర్వహించినట్లయితే ఒక్కొక్క ఉపాధ్యాయుడు ఆప్షన్స్ చేయవలసి రావడం కష్టంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మాన్యువల్ పద్ధతిలోనే బదిలీ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయ ప్రసాద్, వెంకట్రామిరెడ్డి, కొండారెడ్డి, ఎరికల రెడ్డి, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, రెడ్డయ్య రెడ్డి తదితరులులు పాల్గొన్నారు.

విత్తనాలు నో స్టాక్!

- ఏటా మే నెలలోనే పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ
- వ్యవసాయ కార్యాలయాలకు చేరని విత్తనాలు
- రైతుల ఎదురుచూపులు



రెడ్డికొట్టాలలో పచ్చిరొట్ట పైరును ట్రాక్టర్‌తో దున్నుతున్న రైతు (ఫైల్)

కాశినాయన : ఏటా భూసారాన్ని పెంచుకునేందుకు ఖరీఫ్ పంట సాగుకు ముందుగా రైతులు పచ్చిరొట్ట పైర్లను సాగు చేస్తారు. ఈ ఏడాది ఇప్పటి వరకు పచ్చిరొట్ట విత్తనాలు వ్యవసాయ కార్యాలయాలకు చేరుకోలేదు. తొలకరి వర్షాలు కురుస్తున్నందున విత్తనాలు అందుబాటులో ఉంటే దుక్కులు దున్నుకుని వెదజల్లేవారు. సేంద్రియ వ్యవసాయంలో భాగమైన పచ్చిరొట్ట విత్తనాల పంపిణీలో జాప్యం జరుగుతుండటంతో రైతులు వాటి కోసం ఎదురు చూస్తున్నారు. ఏటా మే నెలలోనే వ్యవసాయశాఖ కార్యాలయాలకు సబ్సిడీ పచ్చిరొట్ట విత్తనాలు చేరేవి. మే నెలాఖరుకు రైతులకు పంపిణీ చేసేవారు. తొలకరి చినుకులు పడగానే రైతులు దుక్కులు దున్నుకుని విత్తనాలను వెదజల్లేవారు. అలాగే జూన్ నెల ఆరంభం నుండే వరి విత్తనాలను పంపిణీ చేసేవారు. ఈ ఏడాది జూన్ వస్తున్నప్పటికీ పచ్చిరొట్ట విత్తనాలు ఇప్పటి వరకు వ్యవసాయ కార్యాలయాలకు చేరలేదు.

విత్తనాలను పంపిణీ చేయాలి

ఈ ఏడాది ముందుగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు ముందుగా సాగు చేపట్టేందుకు సన్నద్ధమవుతున్నారు. అయితే పచ్చిరొట్ట విత్తనాలు లేకపోవడంతో రైతులు ఎదురుచూస్తున్నారు. విత్తనాలు ఆలస్యంగా పంపిణీ చేయడం వలన రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదు. పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, జనుము, పిల్లిపెసర పైర్లను పూత దశకు వచ్చే వరకు పెంచి భూమిలో కలియదున్నుతారు. ఇలా చేస్తే భూమికి అవసరమైన నత్రజని, సేంద్రియ కర్బనం అందుతుంది. పోరుమామిళ్ల వ్యవసాయ డివిజన్ పరిధిలో కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల మండలాల్లో ఖరీఫ్‌లో దాదాపు వెయ్యి ఎకరాల్లో రైతులు వరిపంటను సాగుచేస్తారు. ఈ నేపథ్యంలోనే జనుములు, జీలగలు, పిల్లిపెసర కావాల్సిన రైతులు రైతుసేవా కేంద్రాల్లో పేర్లు కూడా నమోదు చేసుకున్నారు. అయితే ఇంత వరకు విత్తనాలు మంజూరు చేయలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

పచ్చిరొట్ట విత్తనాలు మంజూరు కాలేదు

పచ్చిరొట్ట విత్తనాలకు సంబంధించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం. కేవలం జనుము విత్తనాలు వచ్చాయి. అయితే సక్రమంగా మొలకశాతం లేదని జిల్లా అధికారులు నిలుపుదల చేయమన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు కార్యాలయానికి చేరగానే రైతులకు అందజేస్తాం.

జయలక్ష్మి, మండల వ్యవసాయాధికారి, కాశినాయన మండలం

అంగరంగ వైభవంగా అంకాలమ్మ తిరునాల

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



స్థానిక నాయకులతో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

అట్లూరు : అట్లూరు మండలం పెద్దకామసముద్రం గ్రామంలో వెలసిన అంకాలమ్మ దేవత తిరునాల అంగరంగవైభవంగా జరిగింది. ఆదివారం అంకాళమ్మను ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే డాక్టరు సుధ దర్శించుకున్నారు. అంకాలమ్మ తల్లి తిరునాల ప్రతి మూడేళ్లకు ఒక మారు జరుపుకోవడం ఆనవాయితీ. తిరునాల చివరి రోజు అయిన ఆదివారం వారు అంకాలమ్మను దర్శించుకుని పూజలు నిర్వహించారు. స్థానిక నాయకులతో కలసి తిరునాల విశిష్టతను తెలుసుకున్నారు. అనంతరం స్థానిక నాయకులు మండల ఉపాధ్యక్షుడు రాజవోలు సుబ్బారెడ్డి, శివచంద్రారెడ్డి, మాడపూరు సర్పంచు సగిలి శ్యామలమ్మ ఇళ్లకు వెళ్లి ఆతిథ్యం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, డీఎల్డీఏ చైర్మన్ రొండా మాధవరెడ్డి, మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు సాయినారాయణరెడ్డి, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ రాళ్లపల్లి నరసింహులు, స్థానిక నాయకులు శ్రీనివాసులురెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా బండలాగుడు పోటీలు

మండల పరిధిలోని కామసముద్రం అంకాలమ్మ తిరునాలలో భాగంగా ఆదివారం బండలాగుడు పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ పోటీల్లో ప్రొద్దుటూరుకు చెందిన గురివిరెడ్డి ఎద్దు రూ.1,01,116 లు, రెండవ బహుమతి మార్తాల వెంకట సుబ్బారెడ్డికి చెందిన ఎద్దు రూ. 80,116 లు, అనంతపురం జిల్లా గార్లదిన్నె రామాంజనేయులుకు చెందిన ఎద్దు మూడవ బహుమతి రూ.60,116 లను గెలుపొందాయి. గెలుపొందిన ఎద్లకు ఆలయ కమిటీ బహుమతులను ప్రదానం చేశారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



ప్రతిభా పురస్కారం అందుకుంటున్న విద్యార్థిని

ప్రొద్దుటూరు కల్చరల్ : విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తొగట వీరక్షత్రియ ఉద్యోగులు, వృత్తి నిపుణుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు కుండా నాగరాజు తెలిపారు. స్థానిక వసంతపేట సేవా సంఘం కార్యాలయంలో ఆదివారం ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభగల తొగట వీరక్షత్రియ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. వరుస బహుమతులుగా రూ.5వేలు, రూ.3వేలు, రూ.2 వేలతో పాటు, కన్సలేషన్ బహుమతులను మొత్తం 44 మంది విద్యార్థులకు అందజేశారు. హైత్రియ శిల్క్స్ యాజమాన్యం పట్టపోగుల వుల్లయ్య, డాక్టర్ ఉలసాల సుధాకర్, తొగట వీరక్షత్రియ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ, అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్ రఘునాథ్, ఆయన సతీమణి ప్రభావతి, సంఘం సెక్రటరీ గంగారపు రాధా కృష్ణమూర్తి, కోశాధికారి ఉమ్మడిశెట్టి నందగోపాల్, తొగటవీరక్షత్రియ ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలకు ఎంపిక

ప్రొద్దుటూరు కల్చరల్ : పది పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన తొమ్మిది మంది విద్యార్థులు ప్రతిభా పురస్కారాలకు ఎంపికయ్యారు. మైసూరి ప్రశాంతి(స్కాలర్స్ హైస్కూల్), ఎం.ప్రశాంతి లాస్య (గౌతమ్ హైస్కూల్), దూదేకుల వాసింహుస్సేన్ (శ్రీచైతన్య హైస్కూల్), జొన్నవరం శ్రీవాణి (గౌతమ్ హైస్కూల్), పాలిమేర సాయిగాయత్రి దేవి (శ్రీచైతన్య హైస్కూల్), గండ్లూరు వీరవిశ్వనాథరెడ్డి (శ్రీచైతన్య హైస్కూల్), బొల్లవరం సాయివర్షిణి శ్రీచైతన్య హైస్కూల్), జక్కల రస్మిక (నారాయణ హైస్కూల్), నాగసరం ఉష (భాష్యం హైస్కూల) ఎంపికై న వారిలో ఉన్నారు. కడప మాధవి కన్వెన్షన్‌లో సోమవారం జరిగే కార్యక్రమంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా వారికి అవార్డుతోపాటు రూ.20 వేల నగదు, సర్టిఫికెట్, మెడల్ అందించనున్నారు.

అంకాలమ్మతల్లికి పూజలు



పూజలకు హాజరైన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

సింహాద్రిపురం: మండలంలోని అంకాలమ్మ గూడూరులో ఆదివారం గ్రామానికి చెందిన వైస్సార్‌సీపీ నాయకులు నర్సారెడ్డి కొమ్మాశివసుమన్‌రెడ్డి, శివ స్టాలిన్‌రెడ్డిలు ఏర్పాటు చేసిన విందులో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని అంకాలమ్మ తల్లి ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కసనూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు రామాంజులరెడ్డి, వెంకటరామిరెడ్డిలు ఏర్పాటు చేసిన విందులో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు



విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న విశ్రాంత డీఎస్పీ, ఫౌండేషన్ సభ్యులు

బద్వేలు అర్బన్ : కష్టపడి చదివే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విశ్రాంత డీఎస్పీ కె.సి. వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. పది ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థినీ విద్యార్థులకు అరవిన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు, నగదు, ప్రశంసా పత్రం అందజేశారు. ఆదివారం స్థానిక ఎన్జీవో హోంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు ఆహర్నిశలు శ్రమించాలని కోరారు. రతన్‌టాటాను ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న అరవిన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీంద్ర ప్రసాద్ కలకడను అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి, ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు వి.గురుమూర్తి, బద్వేలు పట్టణాభివృద్ధి సొసైటి అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు రాజేష్ కుమార్, బి.సి. ఉద్యోగుల సంఘం నాయకులు కె.సుబ్బరాయుడు, ఆవాజ్ రాష్ట్రకార్యవర్గ సభ్యులు అన్వర్ బాషా, బీసీసెల్ జిల్లా కార్యదర్శి నవీన్‌కుమార్, విశ్రాంత అధ్యాపకులు ఎం.శ్రీనివాసులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పంట కాలువ ఇలా.. నీరు పారేదెలా..!



కంపచెట్లు, పిచ్చి మొక్కలతో నిండిపోయిన కేసీ ఉప కాలువ

చాపాడు : మండల పరిధిలోని తిప్పిరెడ్డిపల్లె-వెదురూరు కేసీ కెనాల్ కాలువ కంపచెట్లతో నిండిపోయి అధ్వానంగా మారింది. చాపాడు కాలువ కింద ఉండే ఈ కేసీ కెనాల్ ఉప కాలువ ద్వారా తిప్పిరెడ్డిపల్లె, వి.రాజుపాళెం, నరహరిపురం, వెదురూరు గ్రామాల భూములకు సాగునీరు అందిస్తుంది. అయితే గత కొన్ని నెలలుగా ఈ కాలువ కంపచెట్లు, పిచ్చిమొక్కలు, వ్యర్థాలతో అల్లుకుపోయింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ కాలువను బాగు చేస్తే రైతులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఇప్పటికై నా ఉపాధి హామీ పథకం అధికారులు స్పందించి అస్తవ్యస్థంగా మారిన పంట కాలువను బాగు చేయాలని స్థానిక రైతులు కోరుకుంటున్నారు.

విత్తన శుద్ధి పంట మార్పిడితో అధిక ఫలసాయం



మాట్లాడుతున్న ఏడీఏ నరసింహారెడ్డి

మైదుకూరు : వ్యవసాయంలో విత్తన శుద్ధి, పంట మార్పిడితో అధిక ఫలసాయాన్ని పొందవచ్చని కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకుడు ఏవీ నరసింహారెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వికసిత కృషి సంకల్ప అభియాన్‌లో భాగంగా ఆదివారం కమలాపురం మండలంలో కార్యక్రమాలను నిర్వహించారు. మైదుకూరు మండలం వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి, శాస్త్రవేత్త డాక్టర్ ఎం.బాలకృష్ణ అధ్యక్షతన దేవరాజుపల్లె, సముద్రపల్లె, జంబాపురం, చిన్నపుత్త, దాదిరెడ్డిపల్లె, అప్పారావుపల్లె, జీవంపేట, గొల్లపల్లి గ్రామాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఒకే రకమైన పంటలను సాగు చేయకుండా.. పంట సాగు సమయంలో విత్తన శుద్ధిని చేయడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. జాతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ సుబ్బరాయుడు, డాక్టర్ శ్యాంప్రసాద్, డాక్టర్ ఉమాకాంత్ చిరుధాన్యాల రకాల అవశ్యకత గురించి వివరించారు. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఫిరోజ్ హుస్సేన్ ఉద్యాన పంటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులను, కమలాపురం మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి వ్యవసాయంలో ప్రభుత్వ పథకాలు, యాంత్రికరణ గురించి వివరించారు.

యోగాతో ఒత్తిడి రహిత జీవితం



యోగా సాధన చేస్తున్న మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, తదితరులు

బద్వేలు అర్బన్ : మానవుడు ప్రశాంతంగా ఒత్తిడి రహిత జీవితం పొందేందుకు యోగా దోహదపడుతుందని మున్సిపల్ కమిషనర్ వి.వి. నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న యోగాంధ్ర 2025 ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని ఎస్‌బీవీఆర్ డిగ్రీ కళాశాల ఎదుట యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మానవుల జీవన విధానం గందరగోళంగా తయారైందని, ఇలాంటి పరిస్థితుల నుంచి బయటపడటానికి యోగా మంచి ఔషధమన్నారు. నిత్యజీవితంలో యోగాసనాలను అలవాటు చేసుకోవడం ద్వారా చక్కని క్రమశిక్షణ, ఏకాగ్రత అలవడుతుందని అన్నారు. అనంతరం యోగా గురువు నందగోపాల్ నేతృత్వంలో యోగా సాధన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

నేలకొరిగిన అరటి



గాలీవానకు దెబ్బతిన్న అరటిపంట

సింహాద్రిపురం : మండలంలోని గురిజాల గ్రామంలో ఆదివారం వాన, ఈదురుగాలులతో రామ్మోహన్ రెడ్డి, కేశవరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవి చంద్రారెడ్డి తదితర రైతులు అరటి పంటను తీవ్రంగా నష్టపోయారు. సంబంధిత అధికారులు పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

వధూవరులకు ఆశీర్వాదం



బి.మఠంలో వివాహ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నూతన వధూవరులతో మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

బ్రహ్మంగారిమఠం : మండలంలో కేశాపురం, బి.మఠంలలో జరిగిన వివాహ కార్యక్రమాలలో జెడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యేలు హాజరైయ్యారు. ఈశ్వరీదేవిమఠం నిర్వాహకులు వేణుగోపాల్‌స్వామి కుమారుడు బ్రహ్మతేజాచారి వివాహం బి.మఠంలో ఆదివారం జరిగింది. ఈ వివాహానికి జెడ్పీ చైర్మన్ ముత్యాల రామగోవిందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్, పసుపులేటి వెంకటసుబ్బయ్య, వెంకటేశ్, యత్తపు వెంకటసుబ్బారెడ్డి, ధర్మిశెట్టి వీరా, రమణారెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఎల్.శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దువ్వూరు : మండలంలోని నీలాపురం గ్రామానికి చెందిన మలిరెడ్డి నారాయణరెడ్డి కుమార్తె భార్గవి, శ్రీనివాస్‌రెడ్డిల వివాహం ఆదివారం గుడిపాడు గ్రామంలోని కొత్త రామాలయంలో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లో మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డిపాల్గొన్నారు.

గీతాంజలి హైస్కూల్ ప్రారంభం



భవనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక బొల్లవరంలో గీతాంజలి హైస్కూల్ నూతన భవనాన్ని ఆదివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాల వ్యవస్థాపకుడు సగిలి శివరామిరెడ్డి, చైర్‌పర్సన్ శ్రేయారెడ్డి మాట్లాడుతూ 21ఏళ్లుగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నట్లు పేర్కొన్నారు. అధునాతన వసతి, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలతో నూతన భవనాలను నిర్మించి పాఠశాలను మార్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నంద్యాల కొండారెడ్డి, భూపేష్ రెడ్డి, దేవగుడి వేణుగోపాల్‌రెడ్డి, పల్లేటి ప్రభాకర్‌రెడ్డి, మోహన్‌రావు, సుధాకర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, సుధీర్, బాలసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ నాయకుల సమావేశం

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: కడప, జమ్మలమడుగు ప్రాంతాల్లో మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి, పార్టీ రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ పర్యటిస్తారని ఏఐసీసీ కోఆర్డినేటర్ సత్తార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం కంబాలదిన్నె ప్రాంతంలో ఉక్కు పరిశ్రమ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని వారు పరిశీలిస్తారన్నారు. అనంతరం కడప ఐఎంఏ హాల్‌లో పార్టీ నాయకులతో సమావేశమవుతారన్నారు. పార్టీ వ్యతిరేకులను ఈ నెల 12న జరిగే సమావేశానికి అనుమతించేది లేదని నాయకులు తెలిపినట్లు సమాచారం.

ఆర్య, వైశ్య పఠనాలయం ప్రారంభం



పఠనాలయం ప్రారంభిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

ప్రొద్దుటూరు కల్చరల్ : పట్టణంలోని రాజబాట వీధిలో ఆర్యవైశ్య పఠనాలయాన్ని ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుశెట్టి రాంమోహన్‌రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ విద్యార్థులకు, యువతకు పఠనాలయం ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన డూండి రాకేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాజులపల్లె సుధీర్‌బాబు, మేడా మధుసూదన్, జొన్నలగడ్డ రవీంద్రబాబు, మురికి నాగేశ్వరరావు, ప్రముఖులు పాల్గొన్నారు.


10న వ్యవసాయ కూలీల ధర్నా



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: పాలకులు మారుతున్నా.. వ్యవసాయ కూలీల బ్రతుకులు మారడంలేదని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న కడప జిల్లాలోని మండల కేంద్రాల్లో నిరసన తెలిపి అధికారులు వినతిపత్రం అందజేస్తామన్నారు. నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేశారన్నారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర బడ్జెట్లోగానీ నిధుల కేటాయింపు జరగడంలేదని తెలిపారు. రైతులు ముస్లిం మైనార్టీలపై దాడులు చేయడమేగాక, వారికి వ్యతిరేకమైన చట్టాలను తీసుకొస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలు ఒక్కటీ అమలు కాలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల స్థలాలిచ్చి ఇల్లు నిర్మిస్తామని చెబుతున్నా అడుగు ముందుకు వేయలేదన్నారు. అదే విధంగా ఉచిత బస్సు ప్రయాణం, మూడు సిలిండర్లు ఇవ్వాలని కోరారు. వందల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారని, ఉన్నతాధికారులు దృష్టిపెట్టి ప్రతి వ్యవసాయ కూలీకి పనికి తగిన కూలీ పెంచాలన్నారు. ఈ సమావేశంలో వీరశేఖర్, సి.సుబ్రహ్మణ్యం, బ్రహ్మం, పొంగూరు నాగరాజు, కష్ట శ్రీను, తిరుపాల్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షన సంఘం కార్యవర్గం

మైదుకూరు : అఖిల భారత ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం నియోజకవర్గం ఎన్నికను మైదుకూరులో ఆదివారం ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర కన్వీనర్ బి.సోమన్న అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా పి.సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బుల్లెబ్బి, బి.మాధవ, ప్రధాన కార్యదర్శిగా టి.కుమార్, అదనపు కార్యదర్శులుగా బాబు, టి.లాజరయ్య, సలహాదారుడుగా ఎస్.దేవరాజు ఎన్నికయ్యారు.